RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 16 బుధవారం సంపుటి : 28 సంచిక : 246


2లో

## పోతురాజు కాలువ పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

## డోలా మాటిచ్చారు...! గూడూరి చేసి చూపించారు...!!


- శభాష్ అంటున్న జనం

అగ్ని న్యూస్, పెద్దారవీడు(అక్టోబర్ 15): పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా పెద్దార వీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలో గత నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండుగ కార్యక్రమంలో ప్రజలు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి కి రోడ్డు నిర్మాణం చేయమని విన్నవించుకున్నారు. దీంతో ఆయన రోడ్డు ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు.కేవలం ఒక నెలలోపు చెప్పిన మాట ప్రకారం నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాలతో ఈ పనులను ప్రారంభించినట్లు ఎరిక్షన్ బాబు తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసుల రెడ్డి,మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవి,ఎంపీటీసీ దండ వెంకట నారాయణమ్మ, నాయకులు చంద్రగుంట్ల నాగేశ్వరరావు, జడ్డా రవి, ఇండ్ల రామ కృష్ణారెడ్డి, వెన్న వెంకటరెడ్డి, లింగాల అబ్రహం, నక్క శీను, గొట్టం రామనారాయణరెడ్డి, తిరుమలరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీటీసీ ఏరువ పాపిరెడ్డి, వెన్న బోడి రెడ్డి, కోనంగి పాలంకయ్య, తోకల ఎల్లయ్య, సర్పంచ్ ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, మండల ప్రభుత్వ అధికారులు,టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ డీఈ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 15): మార్కాపురం మున్సిపల్ డి ఈ గా ఎ. శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటివరకు గుంటూరు డివిజన్ ఏపీ టీడ్కో కార్యాలయంలో పనిచేశారు. మార్కాపురం లో ఇప్పటి వరకు డీఈ గా పని చేసిన సుభాని బదిలీపై మాచర్లకు వెల్లారు. దీంతో ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలో తన పరిధిలో ఉండే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### ఎన్డీఏ పెద్దల సహకారంతో

## నియోజకవర్గం అభివృద్ధి చేస్తాం



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 15):సిఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి పెద్దలసహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మండలంలోని రాయవరం, కోల భీముని పాడు, పెద్దనాగులవరం, బోడపాడు గ్రామాల్లో పలు సిమెంటు రోడ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2లో

## గ్రామాల అభివృద్దే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం


- రాచర్ల మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల


2లో

## పోతురాజు కాలువ పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, ఒంగోలు (అక్టోబర్ 15): తుఫాన్ కారణంగా ఒంగోలులో సోమ, మంగళ వారాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాత తో కలసి ఒంగోలు నగరంలోని పోతురాజు కాలువ, కొప్పోలు రోడ్డు లోని జర్నలిస్టు కాలనీలలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను తక్షణమే చేపట్టాలని మున్సిపల్ అధికారులను, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్వేంకటేశ్వర రావు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎన్డీఏ పెద్దల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తాం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ నియోజకవర్గం లోని అంతర్గత రోడ్లను, డ్రైనేజీలను, త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా ప్రతిదీ పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం కొలభీమునిపాడు గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన వైద్య సిబ్బంది గైర్హాజరు అవడంతో వారికి మెమో జారీ చేయాలని ఇంచార్జ్ ఎంపీడీవో వై భాగ్యవతి కి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్, ఇన్చార్జి ఎంపీడీవో భాగ్యవతి,మండల అధికారులు, పలు గ్రామాల సచివాలయల సిబ్బంది, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, బొగ్గు శేఖర్ రెడ్డి, మట్టం వెంకటేశ్వర్లు, దూదేకుల మస్తానయ్య, నాగిరెడ్డి, ఆయా గ్రామాల పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 15): గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.రాచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. రాచర్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 2.50 కోట్లు మంజూరు చేసి పల్లె పండుగ వారోత్సవాలు ప్రారంభించటం జరిగిందన్నారు. అదే విధంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశాన్ని నెరవేర్చి తీరుతామని, పేదలకు, రైతులకు, మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ ఈదుల సుజాత, సర్పంచ్ సగినాల రాయలమ్మ, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఈ సుబ్బారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.






## రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

### - బిజెపి నాయకులు పోసాని శ్రీరాములు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 15): రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని, అబ్దుల్ కలాం ను రాష్ట్రపతి చేసిన ఘనత బి జి పి దేనని యర్రగొండపాలెం బిజెపి నాయకులు పోసాని శ్రీరాములు అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం 93 వ జయంతి సందర్భంగా పట్టణంలోని బీసీ కాలనీ నందు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగ సుబ్బారావు ,వెంకట నారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

## కిట్స్ లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 15): స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అబ్దుల్ కలాం మాదిరిగా సింప్లిసిటీ కి ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగా భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదనంతరం మాట్లాడుతూ దేశ రక్షణ వ్యవస్థకు అణు శక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్ అని అలానే భారతదేశానికి రాష్ట్రపతిగా తన సేవలు అందించారని, పేపర్ బాయ్ గా పని చేస్తూ ఏరో స్పేస్ ఇంజనీరింగ్ పూర్తి చేశారని, క్షిపణి శాస్త్ర విజ్ఞాన రంగంలో చిరస్మరణీయ సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్ డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## యం హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 15): మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి ఫారూక్ షిబ్లి ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో భారతదేశ ఆణిముత్యం, ప్రముఖ శాస్త్రవేత్త రచయిత, భారతదేశ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ముస్లిం దిగ్గజం దేశం గర్వించదగ్గ మనిషి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు బ్రెడ్ బిస్కెట్లు ఇవ్వడం చాలా మంచి కార్యక్రమం అని అలాగే అబ్దుల్ కలాం ఆశయాలను సిద్ధాంతాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇస్మాయిల్ అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ సి హెచ్ వి.నాగభూషణం,మౌలానా హిదాయి తుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, అమిన్షా హజాత్, సయ్యద్ కరీం భాష, షేక్ బాషా, షేక్ సుభాని, షేక్ నాజ్ భాష, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుక్కెడు నీళ్లు ఇప్పించండి మహాప్రభో !



**- ఓవైపు జోరు వాన మరోవైపు నీటి కష్టాలు**

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 15): గొంతు తడుపుకునేందుకు గుక్కెడు మంచినీళ్లు ఇప్పించాలని గిద్దలూరు వాసులు ఆందోళన చేపట్టారు. నగర పంచాయతీ పరిధిలోని చట్ రెడ్డి పల్లెలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బిందెలు క్యూలో పెట్టుకొని బిందె నీటి కోసం ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మాకు నీళ్లు ఇప్పించండి మహాప్రభో అని వేడుకుంటున్నారు.

## పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**- అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన**

అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 15): పల్లె పండుగ ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం రాచర్ల గ్రామ పంచాయతీలో నిర్వహించిన పంచాయతీ వారోత్సవాల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచర్ల గ్రామ పంచాయతీలోని ఫారం గ్రామంలో రూ. 10 లక్షలు, పలుగుంటి పల్లె గ్రామంలో రూ. 10 లక్షలు, రాచర్ల గ్రామంలో రూ. 20 లక్షల రూపాయలు మొత్తం రూ. 40 లక్షల రూపాయలతలో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన శిలా ఫలకానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, నాడు జరిగిన నష్టాలను అధిగమిస్తూ గ్రామాలను అభివృద్ధి చేయటానికి ఎన్డీయే ప్రభుత్వం కంకణం కట్టుకుందని, అందులో భాగంగానే నవంబర్ 14 నుండి 20 వరకు జరిగే పంచాయతీ వారోత్సవాల్లో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ వెంకట రామిరెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఎన్ ఆర్ ఈ జి ఎస్ పీడీ జోసఫ్ కుమార్, హౌసింగ్ ఏఈ విజయ కుమారి, మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, జిల్లా నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, షేక్ తాహీర్ బాషా, పంకా మాధవ్, వీరాచారి, యల్లా కృష్ణ, సొంటం కళ్యాణ్ రెడ్డి, వేల్పుల రంగరాజు, మనోహర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిరుపేద మహిళకు నిత్యవసర సరుకుల పంపిణీ

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 15): పట్టణానికి చెందిన కొండమ్మ అనే మహిళ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో కాలు విరిగి ఆర్థికంగా ఇబ్బందులకు గురై సహాయం చేయమని కోరారు. దీంతో తక్షణమే స్పందించిన దాత మార్కాపురం పట్టణం వాస్తవ్యులు వినుకొండ రాజేష్ ఆర్థిక సహకారంతో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం కొండమ్మ కు బియ్యము నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన దాత వినుకొండ రాజేష్ కు హెల్పింగ్ హాండ్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే నిత్యం దాతలు పేదరికంలో ఉన్న వారిని ఆదుకోవడానికి ముందుకు రావాలని తెలియజేస్తూ ఎవరైనా దాతలు ఇటువంటి నిరుపేద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేయాలంటే 9603580633 నెంబర్ ని సంప్రదించాలని వారు కోరారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో వినుకొండ రాజేష్, హొంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఇందిర ఇంజనీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 15): ఇందిర ఇంజనీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం కళాశాల చైర్మన్ వెన్న హనుమా రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెన్న హనుమా రెడ్డి మాట్లాడుతూ భారతదేశం యొక్క మిస్సైల్ మాన్ అని పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి కృషిచేశారని, 1998లో భారతదేశ పోఖ్రాన్ -2 అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించారని తెలిపారు. కలాం పుట్టినరోజును మనం ప్రపంచ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటాము అని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కందుల రాజ శేఖర రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో కలాం చాలా చురుకైన పాత్ర పోషించారని, బయో ఇంప్లాంట్స్ వాడటం ద్వారా తెలివిని పెంచడానికి ఒక పరిశోధనా కార్యక్రమాన్ని ఆయన ప్రతిపాదించారు అని, ఆయన ప్రొప్రైటరీ సాఫ్ట్ వేర్ కంటే ఓపెన్ సోర్సు సాఫ్ట్ వేర్‌నే సమర్ధిస్తారని, ఓపెన్ సోర్సు సాఫ్ట్ వేర్‌ను పెద్ద ఎత్తున వాడడం ద్వారానే సమాచార విప్లవం ఫలాలు ఎక్కువ మందికి అందుతాయని కలాం వివిధ ప్రసంగాలలో తెలిపారు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యడవల్లి, గంటవానిపల్లి లో పొలం పిలుస్తుంది




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(అక్టోబర్ 15): మండలంలోని యడవల్లి, గంటవాని పల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంటలను సందర్శించి గత రెండు రోజుల నుండి అకాల వర్షాలకు పంట లలో కాలువల ద్వారా నీటిని తీసివేసి ఎకరానికి 20 కేజీ ల యూరియా, 10 కేజీ ల పొటాష్ ఎరువులను పై పాటుగా వేయాలని తెలిపారు. అలాగే ఏ. పి. సి. యన్. ఎఫ్ ద్వారా వేప గింజల కాషాయం ప్రయోగాత్మకంగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపి మండల పార్టీ కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి, గ్రామ రైతులు, ఏ. పి. సి. యన్. ఎఫ్ సిబ్బంది, గ్రామ ఉద్యాన సహాయకులు పి. సంధ్యా బాయి పాల్గొన్నారు.

## భూపతి పల్లి, బొందలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 15): మంగళవారం మండలం లోని భూపతి పల్లి, బొందలపాడు గ్రామాలలో యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం కంది పైరు పెరుగుదల దశ నుంచి కాయ ఏర్పడే దశలో ఉందని పొలంలో నీరు నిల్వ ఉన్నట్లయితే, వర్షం తగ్గిన వెంటనే నీటిని తీసివేసి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, కార్బెండిజం, మాంకోజబ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. నీరు తీసివేసి అంతర కృషి చేసిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్క మొదల దగ్గర వేయాలని తెలియజేశారు. కంది పైరులో నీరు నిలువ ఉన్నట్లయితే ఫైటోఫ్తెరా ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందని దాని నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటర్ నీటికి కలిపి నాజిల్ తీసివేసి మొక్కల మొదల్ల చుట్టూ పోసినట్లయితే ఈ తెగులు పొలంలో విస్తరించకుండా ఆగిపోతుందని తెలియజేశారు. పత్తి పంటలో అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవని, అటువంటి పరిస్థితుల్లో మొక్కలు ఎర్రబడటం, వడలడం జరుగుతుందని దాని నివారణకు 10 గ్రాములు మూడు 19.19.19, పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్10 గ్రాములు లీటర్ నీటికి కలిపి 5 నుంచి 7 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని తెలిపారు. ఇలా పిచికారి చేయడం వలన మొక్కలు తొందరగా కోలుకోవడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ వర్షాలకు భూమిలో అధిక తేమ ఉండటం వలన ప్రస్తుతం పత్తి లో పూత, కాయ రాలిపోయే అవకాశం ఉందని దీని నివారణకు ప్లానోఫిక్స్ 2 మిల్లీ.లీటర్లు 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఖరీఫ్ 2024 కు ఈ-పంట కు సంబంధించిన వివరాలను ఆర్.యస్.కె యందు ప్రదర్శించడం జరిగిందని, ఎవరైనా రైతులు వారి పేర్లు ఈ-పంటలో నమోదు కాకపోయినా, సవరణలు ఉన్న మీ గ్రామంలోని ఆర్.యస్.కె సిబ్బందిని సంప్రదించి సరి చేపించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ రమేష్ మాట్లాడుతూ మిరప పంటలో నీరు నిలిచినట్లైతే, వర్షం ఆగిన వెంటనే పొలంలో నిలిచిన నీటిని తీసివేసి ఎకరాకు 50 నుంచి 60 కె.జీలు యూరియా, 30కె.జీల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ వేసుకోవాలని, పదునులో 200కె.జీల వేప పిండి వేసుకోవాలని తెలియజేసారు. పొలంలో నీళ్లు నిలబడిన చోట వేరు కుళ్లు ఆశించే అవకాశం ఉందని, దాని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి రవళి,భూపతిపల్లి, బొందలపాడు రైతు సేవా కేంద్రం సిబ్బంది రమణి, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం




అగ్నిన్యూస్,పుల్లలచెరువు(అక్టోబర్15): పుల్లలచెరువు ఎస్సై సంపత్ ను మంగళవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై ని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు,సుద్దకురవ తాండా సర్పంచ్ బి.వెంకటేశ్వర్లు నాయక్, నరజాముల తండా సర్పంచ్ పెద్ద బాలు నాయక్, ఆర్.బద్దు నాయక్,రామారావు నాయక్ లు ఉన్నారు.


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కార్మికుల పొట్ట కొట్టే చర్యలు మానుకోవాలి

## తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలి




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 15): ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద తొలగించిన 21 మంది మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వెంటనే విధులను తీసుకోవాలని కోరుతూ కార్మికుల దీక్షలను యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వర మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కె. ఉమామహేశ్వర మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా మార్కాపురం మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను తొలగిస్తూ వారి పొట్ట కొట్టే విధానాన్ని ఆయన వ్యతిరేకించారు. అధికారం లోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం చిరుద్యోగులే మా మిత్రులు అని ప్రచారాలు చేస్తున్నారు. కానీ ఆచరణలో ఉపాధిని ఊడగొట్టి వీధులపాలు చేస్తున్నారని ఆయన అన్నారు. కార్మికులను తొలగించే సమయంలో పాటించవలసిన కనీస నిబంధనలు కూడా పాటించకుండా నోటీసు కూడా ఇవ్వకుండా తమ పాలన, తమ ఇష్టారాజ్యంగా 21 మందిని తొలగించడాన్ని ఆయన వ్యతిరేకించారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనంతో విధులను నిర్వహిస్తూ తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మున్సిపల్ కార్మికులు విధి నిర్వహణలో ప్రజల కోసం పనిచేస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధినాయకులు మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివి వారికి ఎంత ఇచ్చినా తక్కువే అని ఆర్భాటాలు ప్రచారాలు చేస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో నాయకులు ఆచరణలో కనీస వేతనాలు కూడా అమలు చేయకుండా, కార్మికులను రాజకీయ వేధింపులకు గురి చేస్తూ అక్రమ పద్ధతిలో కార్మికులను తొలగిస్తున్నారని, మా...... ప్రభుత్వం ,మా.... ఇష్టం అనే విధంగా ఏమాత్రం నిబంధనలు పాటించకుండా కార్మికులను,వారి కుటుంబాలను ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాలరావు యూనియన్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం రఫీ, సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు, జి హరి, ఎస్ కే షబ్బీర్, రమణ, యూసఫ్, బి సుబ్బారెడ్డి, అల్లూరయ్య, షేక్ ఇమాంసా, కనకయ్య, సలాం,చెన్నకేశవులు, రసీద్, పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బెదిరిస్తే సహించేది లేదు

## - సిఎం చంద్రబాబు

(అగ్ని ప్రతినిధి,అమరావతి)లాటరీలో మద్యం షాపులు దక్కించుకున్న వారిని బెదిరించారనే వార్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ గా తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో బెదిరింపులకు పాల్పడ్డారనే విషయంపై సీఎం చంద్రబాబు సమాచారం తెప్పించుకుంటున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ యంత్రాంగం, ఇంటెలిజెన్స్, ఆబ్కారీ శాఖ ద్వారా సిఎం సమాచారం తెప్పించుకుని టున్నారు అని తెలుస్తోంది. మద్యం షాపుల్లో వాటాల కోసం ఇబ్బందులు సృష్టిస్తే సహించేది లేదని నేతలకు సీఎం చంద్రబాబు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ఇప్పటికే పలువురు నేతలకు అధిష్టానం హెచ్చరికలు జారీ చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడాలని.. చెడ్డపేరు తెస్తే అంగీకరించేది లేదని సీఎం చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. షాపులు పొందిన వారు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు, అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో

## విత్తనాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 15):మండలం లోని అన్నీ రైతు సేవా కేంద్రాలలో శనగ విత్తనాల కి సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. జేజి-11 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 9400, సబ్సిడీ రూ. 2350 రైతు కట్టవలసిన మొత్తం రూ. 7050, కే ఏ కే-2 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 12100, సబ్సిడీ రూ. 3025, రైతు కట్టవలసిన మొత్తం రూ. 9075 అని తెలిపారు. ఇప్పటి వరకు జే జి-11 రకం 743 క్వింటాలు కే ఏ కే-2 రకం 1258 క్వింటాలు శనగ విత్తనాలు గిద్దలూరు మండలం కి కేటాయించారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది ని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలిపారు. ఈ సంవత్సరం గిద్దలూరు మండలంలోని సుమారు 4500 ఎకరాల్లో శనగ పంట సాగు చేయవచ్చుని, ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దేవాలయాలపై దాడులు ఆపకపోతే ... ముఖ్యమంత్రి రేవంత్ ఇల్లు ముట్టడిస్తాం



## - బీజేపీ కార్పోరేటర్ శ్రవణ్ హెచ్చరిక

(అగ్ని ప్రతినిధి,హైదరాబాద్)గత కొన్ని రోజులుగా వరుసగా హిందూ దేవాలయాల పై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి మొద్దు నిద్ర పోతున్నారని మల్కాజిగిరి కార్పోరేటర్ శ్రవణ్ ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయాన్ని ముష్కరులు ధ్వంసం చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం ధర్నా నిర్వహించారు. పోలీసులు శ్రవణ్ తో పాటు ఇతర బీజేపీ నాయకులను బలవంతంగా పోలీసు వాహనంలో స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ రోహింగ్యాలు వలస కార్మికుల వేషం లో నగరం లో చొరబడి విధ్వంసం సృష్టిస్తున్న ప్రభుత్వం ఎం చేస్తోంది? అని ప్రశ్నించారు.వెంటనే సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయాన్ని ముఖ్యమంత్రి దర్శించి, పోలీసు అధికారులతో సమీక్ష జరపాలి అని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టక పోతే రేవంత్ ఖాన్ ఇల్లు ముట్టడిస్తామని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ హెచ్చరించారు.

# మండల పరిషత్ కార్యాలయం లో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే



అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 15): మండల కేంద్రం తర్లుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మంగళవారం ఈపిఓఆర్డీ టి సుకుమార్, గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు.సిబ్బంది అందరు సబ్బు తో చేతులు కడుగుతూ హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఈపిఓ ఆర్డీ సుకుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 15 గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే, వ్యాధులను నివారించడానికి, ప్రాణాలను రక్షించడానికి సమర్థవంతమైన సరసమైన మార్గంగా సబ్బుతో చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి అంకితమైన ప్రపంచ న్యాయవాద దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో టైపిస్ట్ రమణారెడ్డి,జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి కంప్యూటర్ ఆపరేటర్స్ అనిల్, రహ్మతుల్ల, యన్ ఆర్ జి ఎస్ సిబ్బంది పెద్దన్న,టి ఎ లు,ఫీల్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 15): రానున్న 48 గంటలలో భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని, ప్రత్యేక బలగాలతో బందోబస్తు మరియు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. చెరువులు, కుంటలు నిండి, లోతట్టు ప్రాంతాలు, గండి పడే అవకాశాలపై ముందస్తుగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు సహాయక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు సిబ్బందితో 18 టీములు ఏర్పాటు చేసినట్లు, ప్రతి టీములో 20 మంది సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ బలగాలు సహాయక చర్యల నిమిత్తం సిద్ధంగా ఉన్నారనీ, సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, సహాయ చర్యలు నిమిత్తం తాళ్లు, బ్యాటన్లు, జేసీబీ మొదలగు సామగ్రి సంసిద్ధంగా ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.నదులు, వాగులు, వంకలు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లడం ప్రమాదకరమని, దయచేసి ఎవ్వరూ ప్రమాదం కొని తెచ్చుకోవద్దనీ హితవు చెప్పారు.



# అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం



## - పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన గూడూరి

అగ్ని న్యూస్, పెద్దారవీడు(అక్టోబర్ 15): రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు అన్నారు. మండలంలోని దేవరాజు గట్టు పంచాయతీ లో రూ. 20 లక్షల రూపాయల, సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు, అనంతరం వైడిపాడు తోక పల్లె గ్రామాలలో 70 లక్షలతో నిర్వహించనున్న రోడ్లను శంకుస్థాపన చేశారు. అలాగే కర్రోల గ్రామంలో ఏర్పాటుచేసిన డిప్ బోరును ఆయన ప్రారంభించి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, నాడు జరిగిన నష్టాలను అధిగమిస్తూ గ్రామాలను అభివృద్ధి చేయటానికి ఎన్డీయే ప్రభుత్వం కంకణం కట్టుకుందని, అందులో భాగంగానే "నవంబర్ 14 నుండి 20 వరకు" జరిగే పంచాయతీ వారోత్సవాల్లో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షుడు. గొట్టం శ్రీనివాసల రెడ్డి, సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవి , ఎంపీటీసీ దండ వెంకట నారాయణమ్మ, చంద్రగుంట్ల నాగేశ్వరరావు, జడ్డా రవి, ఇండ్ల రామకృష్ణారెడ్డి, వెన్న వెంకటరెడ్డి, లింగాల అబ్రహం, నక్క శీను, గొట్టం రామనారాయణరెడ్డి, తిరుమలరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీటీసీ ఏరువ పాపిరెడ్డి, వెన్న బోడి రెడ్డి, కోనంగి పాలంకయ్య, తోకల ఎల్లయ్య, సర్పంచ్ ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, ఏరువ  ఈశ్వర్ రెడ్డి, బి రెడ్డి శ్రీనివాసరెడ్డి, నరాల వెంకట్ నారాయణ యాదవ్, ఏనుగుల నాగేశ్వరరావు, నంది రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉప్పలపాటి శేషు, ఉప్పలపాడు ఏసు, మండల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం



## - నేడు పాఠశాలలు, కళాశాలలకు సెలవు

## - కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 15): నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలు, కాలేజీలకు బుధవారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు కూడా ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.



# తక్కువ పెట్టుబడి.
# ఎక్కువ భూమి..
# అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపనీ

V GROW
DEVELOPERS

## సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

**కంపెనీ డైరెక్టర్స్**

మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)